# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 01 ఫిబ్రవరి, 2026 | పేజీలు :06


## పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం అందరి బాధ్యత

### కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్:** ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి గురుతరమైన బాధ్యత అని, భారం అనుకోవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వాహనదారులతో పాటు ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణం సాగించాలని సూచించారు. సురక్షితమైన ప్రయాణం ద్వారా మన కుటుంబంతోపాటు ఇతరుల కుటుంబాలకు నష్టం కలగకుండా చూసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. శనివారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయంలోని జువ్వాడి చొక్కా రావు (సారధి) చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారుల అజాగ్రత్త నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఎవరికివారు తమ బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎక్కడా వాటిని బ్రేక్ చేయవద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు చుట్టుపక్కల వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. తిమ్మాపూర్ సారధి చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ లో ఇప్పటివరకు దాదాపు 22,000 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు తిమ్మాపూర్ చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ను సందర్శించి రూల్స్ పై శిక్షణ పొందాలని సూచించారు. అడిషనల్ డిసిపి వెంకట రమణ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చన్నారు. అతివేగము నిర్లక్ష్యం అజాగ్రత్త తో నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పూర్తిగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చన్నారు. ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా నెలరోజులపాటు జిల్లాలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. పోలీస్ శాఖ ఆర్ అండ్ బి శాఖ వైద్యశాఖ వివిధ శాఖలతో కలిసి ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. నెలలో ఒకరోజు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన తరగతులు నిర్వహించాలని ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ సూచించారు. రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా నిర్వహించిన క్విజ్ రంగోలి పోటీల్లో ప్రథమ చూపిన పలు పాఠశాలల విద్యార్థులకు మహిళలకు బహుమతులు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, ఎంవీఐ రవికుమార్, తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, ఏఎంవీఐ లు స్రవంతి, హరిత చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఇన్స్ట్రక్టర్ హారిక తో పాటు పలువురు అధికారులు ఆర్టీఏ పోలీస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి




### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/వేములవాడ:** ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ఆంజనేయ స్వామి ఈవో నాగారపు శ్రీనివాస్ పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ గత 36 సంవత్సరాల నుంచి దేవాదాయ శాఖలో అంచలంచెలుగా పనిచేస్తూ ఈఓ స్థాయికి ఎదిగారని, రిటైర్మెంట్ అయినారు ప్రతి ఉద్యోగి ఉద్యోగ కాలంలో చేసిన మంచి పనులు పేరు ప్రతిష్టలు నిలబెడతాయి అని అన్నారు. నాగారం శ్రీనివాస్ ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధి పరచడంలో విశేష కృషి చేశారని, రిటైర్మెంట్ తర్వాత కూడా వారి సేవలో అవసరమైనచో సూచనలు సలహాలు మిగతా సిబ్బందికి అందించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానాన్ని టెంపుల్ సీటీ గా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. గతంలో దేవస్థాన ఛైర్మన్గా పనిచేసిన సందర్భంగా నాంపల్లి దేవస్థానాన్ని, మామిడిపల్లి సీత రామచంద్ర స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేశానని ప్రస్తుతం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. నాగారపుశ్రీనివాస్ శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు గౌరిశెట్టి మహేందర్, చేపూరి నాగరాజు, నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఉడుతల వెంకన్న, నాగారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, హనుమాన్ దేవాలయ సిబ్బంది, అర్చకులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చకులు పాల్గొన్నారు.

## ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ

# గడుపులోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** జిల్లాలో ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ హాలు నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, అనంతరం స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2002 నాటి వివరాలను ప్రస్తుత గణాంకాలతో సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు(బిఎల్‌ఓలు)తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, వారికి ఎబిఎల్‌ఓలు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. బిఎల్‌ఓలు తమ రోజువారీ పురోగతిని నివేదించాలని, పోలింగ్ బూత్ స్థాయిల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పరస్పర సమన్వయంతో వాటిని పరిష్కరించుకుని నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రత్న కళ్యాణి, జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి నుంచి కొచ్చగట్టు మల్లన్న స్వామి జాతర



ప్రజాపక్షం/గంగాధర: గంగాధర మండలం లోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో కొచ్చగట్టుపై మహిమగల దేవుడు మల్లికార్జునుడు స్వయం భుగా వెలిసి భక్తుల కోరికలు తీరుస్తూ కోరి కొలిచిన భక్తులకు కొంగుబంగారంగా విరాజి ల్లుతున్న శ్రీ కొచ్చగట్టు మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 1 నుంచి 4వ తేదీ వరకు కన్నుల పండుగగా సాగను న్నాయి. ఆదివారం నుంచి మొదలై బుధ వారం వరకు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఒగ్గుపూజారులు తొలిరోజు గంగాజలం సేకరించి పుట్ట బంగారం తీసుకువచ్చి దేవుని మైలలు తీయడం సోమవారం శ్రీమేడలాదేవి, కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. మంగళ వారం బోగు ఎత్తడం, ఒగ్గు కథ, చివరి రోజున నాగవెల్లి పట్నంతో జాతర ముగు స్తుందని గ్రామ సర్పంచ కోల మమత శ్రీని వాస్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ రాహుల్ రెడ్డి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని సిరిసి ల్లకామారెడ్డి ప్రధాన రహదారిపై రాచర్ల గొల్లపల్లి శివారులో ఎస్ఐ రాహుల్ రెడ్డి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ వాహనదారులకు సూచనలు చేస్తూ మద్యం తాగి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు ధరిం చాలని, డ్రైవింగ్ లైసెన్సుతో పాటు వాహనానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు కలిగి ఉండా లని, అలాగే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ కాలువ

ప్రజాపక్షం/ముత్తారం: డ్రైనేజీ కాలువల ఆన వాళ్లు లేకుండా కొంతమంది కూడుపుతుండడంతో పాటు డ్రైనేజీలో చెత్తాచెదారంతో నిండిపోయి దోమల తోపాటు కీటకాలు పెరిగిపోవడంతో గ్రామస్తులు అనారోగ్య బారిన పడాల్సిన పరిస్థితి పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో నెలకొన్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.గ్రామంలో గ్రామాల అభి వృద్ధి కోసం గత కొన్ని ఏండ్ల క్రితం పోతారం గ్రామంలో సుమారుగా 40 లక్షలతో నిర్మాణం చేసిన డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారంతో కాకుండా కొంతమంది వ్యక్తులు కాలువలను కూడిపి వేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ఆ డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్తంగా మారడంతో అధి కారుల తీరుపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువలు కూడిపివేస్తూ డ్రైనేజీ నుండి, నీరు బయటకు వెళ్ళకుండా చేస్తుం డడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచి పోవడంతో చెత్త,చెదారం డ్రైనేజీలో పేరుకుపోవడంతో డ్రైనే జీలు దోమల నివాసాలుగా మారాయి, దీంతో గ్రామస్తులు రోగాల బారినపడి ఆస్పత్రి పాలు అవుతూ వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోయారు.ఇక్కడి విషయాన్ని గ్రామ స్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏ అధికారి కూడా పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలు కూడిపిన చోటలో కూడికతీత పనులు చేపట్టి డ్రైనేజీ సక్రమంగా మురుగునీరు పోయేటట్టు చూడాలని గ్రామస్తులు కోరుతు న్నారు.

## జాతీయ అవార్డు గెలుచుకున్న పారమిత విద్యార్థులు




ప్రజాపక్షం/కొత్తపల్లి: స్థానిక నగరం లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు మిహా ముబారక్, ఎస్.సాన్విక, జి.అధితి, వి.అమోఘ సాయి, ఎస్.జయకృష్ణ తమ గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు మార్గ దర్శకత్వంలో చేపట్టిన వ్యర్థాల నిర్వ హణ ప్రాజెక్టుకు విప్రో ఎర్తియన్ జాతీయ అవార్డు 2025 లభించిందని పాఠశాల డైరె క్టర్ హనుమంతరావు తెలిపారు. జనవరి 29 నుంచి జనవరి 31 వరకు బెంగుళూరులోని అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయంలో జరిగిన విప్రో ఎర్తియన్ అవా ర్డుల వార్షిక కార్యక్రమం యొక్క 15వ ఎడిషన్లో భాగంగా విద్యార్థులకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ సీఈవో అనురాగ్ అవా ర్డును అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ సీఈవో అనురాగ్ బెహార్, విప్రో లిమిటెడ్ గ్లోబల్ హెడ్ ఆఫ్ సస్టైనబిలిటీ, విప్రో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ పి ఎస్ నారాయణ్ విద్యార్థులకు అందజేశారు. ఈ అవార్డులో భాగంగా విద్యార్థులకు ట్రోఫీ, సర్టిఫికెట్లు అందజేసి సత్కరిం చారు. అదేవిధంగా సుస్థిర విద్యలో సంస్థాగత సామ ర్థ్యాన్ని పెంచడానికి సంస్థాగత స్థాయిలో పాఠశాలకు రూ.50 వేల నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమాన్ని విప్రో లిమిటెడ్, విప్రో విద్యా భాగస్వా ములైన ఐఐటి మద్రాస్, ఐఐఎం బెంగుళూరు, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి నిర్వహించింది. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను విప్రో ఎర్తి యన్ జాతీయ అవార్డు 2025 సాధించిన విద్యార్థు లను, గైడ్ టీచర్ లలిత్ మోహన్సాహుని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్రావు, రష్మిత, రాకేష్, వినయం ప్రసాద్, వినోద్రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యా యులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు ప్రత్యేకంగా అభి నందించారు.

## ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



ప్రజాపక్షం/రామగిరి : పదవ తర గతి పాస్సై, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, మూడేళ్ల అనుభవం ఉన్న సెంటినరీ కాలనీ, పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వబడునని రామ గుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూ దన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి రామగుండం3 అడ్రి యాల ప్రాజెక్ట్ ఏరియాల సెంటినరీ కాలనీ, ప్రభా విత ప్రాంతాల, పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులనుండి దరఖా స్తులు స్వీకరించి,వారికి వైద్య పరీక్షలు చేసి, శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారు అర్హు లని,ఆసక్తి గల అభ్యర్థులు స్థానిక జి.వి.టి. సి. కార్యా లయంలో స్వయంగా హాజరై దరఖాస్తులు అందజే యాలని అన్నారు.కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాలను తగ్గించడమే ముఖ్యం ఉద్దేశ్యం



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్: ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, వాహనాల వేగాన్ని నియంత్రిం చినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్య మని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సంద ర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తాలో జగిత్యాల పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియ మాలు, హెల్మెట్ వినియోగంపై అవగాహన బైక్ ర్యాలీని అదనపు ఎస్పీ జెండా ఊపి ప్రారంభిం చారు.జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పి ఆదే శాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ ఎ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు రోడ్డు ప్రయాణ సమయంలో సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసుకోవడమని ఆమె పేర్కొన్నారు. వాహనాలను తక్కువ వేగంతో నడపడం, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడమే రోడ్డు ప్రమాదాల నివార ణకు ప్రధాన మార్గమని జిల్లా అదనపు ఎస్పీ ప్రజలకు సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని జిల్లా అద నపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, ఎంవిఐ వెంకన్న, ఏఎంవిఐ అభిలాష్, లయన్స్ క్లబ్ సభ్యులు, ట్రాఫిక్ సిబ్బంది, ప్రజలు, తది తరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి విశ్వతేజ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాపక్షం/చొప్పదండి: మండలంలోని కాట్నపల్లి గ్రామంలో కీ.శే.లింగంపల్లి విశ్వతేజ స్మారక క్రికెట్ టోర్నమెంట్ వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాట్నపెల్లి గ్రామ సర్పంచ్ గన్ను శ్రీనివాస్రెడ్డి, ఉపసర్పంచ్ గన్ను నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, నిర్వ హణ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్సై నరేష్రెడ్డి

ప్రజాపక్షం/చొప్పదండి: మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా చొప్పదండి పట్టణంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్సై నరేష్ రెడ్డి హెచ్చరించారు. అభ్యర్థులు, అనుచరులు గానీ డబ్బు, మద్యం, గిఫ్ట్లు పంచినా, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, దుర్వినియోగం చేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీ, ఊరేగింపులు, స్పీకర్లు వాడడం చేయరాదని తెలిపారు. బెల్ట్ షాపులు, మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల శాంతిభద్రతలకు, ఎన్ని కల నిర్వహణకు భంగం కలిగించే ప్రయత్నాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఘనంగా ఎంపిడిఒ ఆత్మీయ వీడ్కోలు సమావేశం



ప్రజాపక్షం/వీణవంక: వీణవంక మండల ఎంపిడివో మెరుగు శ్రీధర్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం శనివారం మండల కేంద్రం లోని శ్రీలక్ష్మి గణపతి ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పంచా యతీ ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్డీవో మహేశ్వర్ హాజరయ్యారు. తహ సీల్దార్ రాజమల్లు, ఎంఈవో శోభారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, హైస్కూల్ హెడ్మాస్టర్ అశోక్రెడ్డి, కెజిబివి ఎస్ఓ సునీత, వెటర్నరీ డా.శ్రీకాంత్, వివిధ మండలాల అధికా రులు, బంధువులు, కుటుంబ సభ్యులు, ఎంపిడివో ఆఫీస్ సిబ్బంది, తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది, మండలంలోని అధికారులు, జిపి కార్యదర్శులు, సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, అభిమా నులు జ్ఞాపికలను అందజేస్తూ పూలమాల వేస్తూ ఎంపిడివో దంప తులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ప్రజలు సంతోషంగా ఉండాలని పూజలు

ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసా లతక్కళ్లపల్లిలో జరుగుతున్న శ్రీసమ్మక్క, సారలమ్మ జాతరను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ శనివారం సందర్శించారు. సమ్మక్క, సారలమ్మ లకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. గ్రామ ప్రజలతోపాటు రామగుండం నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండేలా వారిని దీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చందర్ను శాలువాతో సత్కరించారు. సాయంత్రం సమ్మక్క, సారల మ్మలు తిరిగి వనంలోకి వెళ్లిపోవడంతో జాతర ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండి శ్రీనివాస్గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు ముల్కల కొమురయ్య, నాయకులు, కార్యక ర్తలు, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు పదవీ విరమణ సన్మానం

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఐదుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కార్యాలయం నుండి ఏవో వై.వి. మునిరామయ్య, మహిళా పోలీసు స్టేషన్ నుండి ఎస్సై చల్ల రాజన్న, ట్రాఫిక్ పి.ఎస్. నుండి మహమ్మద్ ముస్తఫా, ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి, ఏఆర్ ఎస్సైలు ఖలీల్, మహమ్మద్ బాషు పదవీ విరమణ పొందారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ పరిపాలన వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, సిఎస్బి ఏసీపీ శ్రీనివాస్, సిఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు లక్ష్మీ నరసింహా స్వామి కల్యాణం

ప్రజాపక్షం /మల్లాపూర్: మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి జాతర ఉత్సవాలలో భాగంగా నేడు ఆదివారం జరిగే కళ్యాణ మహోత్సవాన్ని భక్తులంతా విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ కనుముల వెంకటేష్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. కాగా గ్రామస్తులు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. అదేవిధంగా ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు దాతల సహకారంతో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయనున్నారు.

## మొక్కులు చెల్లించుకున్న అంగన్వాడి టీచర్లు



ప్రజాపక్షం/ముత్తారం : శ్రీ శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లులకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి టీచర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న తో కలిసి శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామంలోని శ్రీ శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లులకు కొబ్బరికాయలు కొట్టి బంగారాన్ని అమ్మవార్లకు సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమ్మక్క, సారలమ్మ వనదేవతలు చివరి రోజు కావడంతో తిరిగి వన ప్రవేశం చేయడంతో ఈ వేడుక ముగిసింది.

## మంచినీటి పైప్ లైన్‌కి గేట్ వాల్లు ఏర్పాటు

ప్రజాపక్షం/ముత్తారం: రక్షిత మంచినీరు సరఫరా చేసే ప్రధాన పైప్లైన్ కి ఉన్న గేట్ వాల్లు చెడిపోగా త్రాగునీరు కలుషితమై గ్రామస్తులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వెంటనే గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ ప్రత్యేక చొరవ తీసుకొని చెడిపోయిన పైప్లైన్ గేటు వాల్లను తీసి వేసి కొత్త గేటు వాల్లను గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బందిచే ఏర్పాటు చేయించారు.సందర్భంగా సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ గ్రామస్తులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం గేటు వాల్లు పైపులైను ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన సమాచారం ఇవ్వాలని వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్, ఉపసర్పంచ్ బోడ శ్యామల బాపు గౌడ్ తోపాటు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కెటిఆర్ నైతికంగా ఓటమిని అంగీకరించిండు




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : కేటీఆర్ సిరిసిల్ల మున్సిపాలిటీలో నైతికంగా తమ ఓటమిని అంగీకరించారని, 9 సంవత్సరాల 6 నెలల కాలంలో మంత్రిగా ఉండి సిరిసిల్ల పట్టణంలో నిద్ర తీసిన దాఖలాలు ఎప్పుడు లేవని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఓటమి భయంతో గుండెల్లో రైళ్లు పరుగెడి రెండు రోజులు బస చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల వార్డు సభ్యుల సెలక్షన్లలో బతిమిలాడి బ్రామాలి నామినేషన్లు వేయించే స్థితికి దిగజారాడంటే ఓటమిని అంగీకరించినట్లే అని ఎద్దేవ చేశారు. ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఇక్కడనే ఉంటా అని ప్రజలకు మాటిచ్చి దాటవేసిన విషయం ప్రజలకు ఎరుగు అన్నారు. అహంకారంతో ఉన్న కేటీఆర్ దిగివచ్చిన తీరు సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు నాలుగు విడతలు సిరిసిల్లకు ఆగమేఘాలపై వచ్చారని విమర్శించారు. ఓడ దాటే దాకా ఓడ మల్లప్ప ఓడదాటినాక బోడ మల్లప్ప అన్న చందంగా కేటీఆర్ ప్రవర్తన ఉంటుందని సిరిసిల్ల ప్రజలకు అర్థమయిందని అన్నారు. సిరిసిల్ల బాగుపడాలంటే నేత పరిశ్రమ బాగుపడి దానికి అనుబంధంగా ఉన్న వ్యాపారాలు బాగుపడాలని నేతన్నలకు భరోసా ఇవ్వడానికి యార్న్ డిపో ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. వారి వలె కక్ష సాధింపు చర్యలకు పోకుండా ఈ ప్రాంత ప్రజలకు పద్మశాలీలకు 300 కోట్ల బకాయిలను చెల్లిస్తూ పద్మశాలీల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా 365 రోజులు చేతినిండా పని ఉండాలని నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలను నేయడానికి ఉపాధి నిచ్చిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, జలగం ప్రవీణ్, ఎల్ల బాల్ రెడ్డి, విజయనిర్మల, ప్రభాకర్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, గోనె ఎల్లప్ప, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లీకుమారుల చికిత్సకు రూ.1.25 లక్షలు సాయం



ప్రజాపక్షం/ధర్మపురి : తల్లి గత ఐదేళ్ల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా,కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా,బాధిత కుటుంబానికి వైద్యం కోసం సామాజిక మిత్రులు రూ.125 లక్షలు విరాళాలు సాయం అందించారు.వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి పట్టణం ముదిరాజ్ కాలనీకి చెందిన రేగుల రాజేందర్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, హైదరాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.తండ్రి గతంలోనే మరణించాడు. తల్లి పద్మ ఐదేళ్ల నుండి బ్రెస్ట్ క్యాన్సర్ తో బాధపడుతోంది. వైద్య చికిత్స కోసం అప్పులు చేసిన ఇంకా కోలుకోలేదు. వీరి దీనస్థితిని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి జనవరి 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం అందించాల్సిందిగా మిత్రులను కోరాడు.ఎన్నారైలు ,ఇతర దాతలు స్పందించి,బాధితురాలైన పద్మ బ్యాంక్ ఖాతాకు రూ.1.25 లక్షలు పంపించారు. వాటిని ధర్మపురి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాధవ రావు చేతుల మీదుగా శనివారం పంపిణీ చేయించాడు. ఈ సందర్భంగా రమేష్ తో పాటు సాయం అందించిన దాతలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/గొల్లపల్లి: పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రజా యుద్ధనౌక గద్దర్ నిరంతరం పోరాడాలని పలువురు వక్తలు పేర్కొన్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గద్దర్ 78వ జయంతి వేడుకలను బిసి, ఎస్సీ ,ఎస్టి , జేఏసీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ గద్దర్ అంటేనే ఉద్యమం అంటేనే గద్దర్ అనే కోణంలో ఆయన పాటలతో ప్రజలందరినీ ఉద్యమకారులుగా తీర్చిదిద్దడానికి ఎంతగానో కృషిచేసిన మహనీయుడు. జానపద కళను రాజకీయ చైతన్యానికి ఆయుధంగా మలుచుకుని జననాట్యమండలి ద్వారా వర్గ పోరాట భావజాలాన్ని గ్రామాలు రైతు కూలీలు కార్మిక కర్షకవర్గాలను చైతన్య పరిచారని గుర్తు చేశారు. తన ఆటపాటలతో లక్షలాది మందిని మేల్కొల్పిన గొప్ప గాయకుడు గద్దర్ అని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గురిజల,బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్, సంగెం కళ్యాణ్, రవీందర్, తిరుపతి, మాజీ ఎంపిటీసీ తూర్పటి రవి,తూర్పటి అంజి, ఎలగందుల సాయి, ఎనగందుల లక్ష్మ ణ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాతల లక్ష్మ ణ్,సామజిక సేవ కార్యకర్త గంగాధర ,మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భయం వీడాలి... ఒత్తిడికి గురి కావద్దు



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు(సైకియాట్రిస్ట్) డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల నేపథ్యంలో ఒత్తిడి, ఆందోళనకు గురి కావద్దని, భయం వీడాలని, ప్రతి రోజూ శారీరకంగా వ్యాయామం చేయడం, ధ్యానం చేయడంతో పాటు శుభ్రత పాటించి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు. మానసిక సమస్యల కారణాలు, లక్షణాలు మరియు నివారణ మార్గాలపై విస్తృతంగా వివరించారు. అలాగే మానసిక సమస్యలతో బాధపడేవారు ప్రభుత్వ హెల్ప్‌లైన్ వన్‌డబల్‌ఫోర్ వన్ సిక్స్(14416) నంబర్‌కు కాల్ చేసి ఉచితంగా సలహాలు, సూచనలు పొందవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పీఓ గంగాధర్, కళాశాల ఇంచార్జ్ సత్యనారాయణ, అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు, చంద్రమౌళి, భూమక్క, కవిత, విష్ణు ప్రసాద్, శ్రీనివాస్, రవిచంద్ర, సౌమ్య, గౌతమి, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, తాజోద్దిన్, సుల్తానా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ దర్శనం



ప్రజాపక్షం/ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని సమ్మక్క సారాలమ్మ జాతర మహోత్సవంలో పాల్గొని శుక్రవారం సమ్మక్క సారలమ్మను దర్శించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్న ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి ఈ కార్యక్రమంలో మొఱ్ఱయపల్లి ఉపసర్పంచ్ పల్లె ఆనంద్, గూడూరి భరత్, పల్లె రంజిత్, ఆగం రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాముఖ్యత ఇవ్వాలి

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాముఖ్యత ఇచ్చి జనాబా ప్రాతిపధికన వార్డు స్థానాలు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జగిత్యాల పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జగిత్యాల పట్టణంలో 32 వార్డులు ఉన్నప్పుడు 6 వార్డులు, 38 వార్డులు ఉన్నప్పుడు 13 వార్డులు పద్మశాలీలకు కేటాయించారన్నారు. అదేవిధంగా జగిత్యాల పట్టణంలో ప్రస్తుతం 50 వార్డులు ఉన్నాయని, పట్టణంలో అత్యధిక జనాబా కలిగిన కులాల్లో రెండవ స్థానంలో ఉన్న పద్మశాలీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డు స్థానాలు పద్మశాలీలకు కేటాయించేలా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపి పద్మశాలీలకు న్యాయం చేయాలని జగిత్యాల పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్ కోరారు.

## రత్నాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

ప్రజాపక్షం/మల్లాపూర్: మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. వివక్షత నుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం పౌర హక్కుల చట్టాలను అమలు చేస్తున్నాయని, గ్రామాల్లో కులమత బేధాలు లేకుండా జీవించాలని,అంటరానితనంతో వివక్ష చూపితే కఠిన చర్యలు తీసుకోబడతాయని చట్టం ముందు అందరూ సమానమేననీ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొండ రాజేందర్,వెల్ఫేర్ అధికారి శరత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పోలీస్ సిబ్బంది దళిత కాలనీవాసులు ఉన్నారు.

## అమ్మకు అక్షరమాలతో వయోజన విద్యాభివృద్ధి

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్



**ప్రజాపక్షం / హాజీపూర్ :** ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమంతో వయోజన విద్యను అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తెలిపారు. శనివారం హాజీపూర్ మండలం రాపల్లిలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చదువుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 ఏళ్ల లోపు వారు వంద రోజుల్లో అక్షరాస్యులుగా మారాలని కోరారు. అక్షర వికాసం పుస్తకంలోని 16 అధ్యాయాలను పూర్తి చేసి మహిళా సంఘాల సభ్యులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి, జెడిఎం రామచందర్, ఎపిఎం వెంకటేష్, సిసిలు మోహన్, కృపవర్ణ, రాజమణి, వాలంటీర్లు శిరీష, పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం / జన్నారం :** తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జన్నారం మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య ఆదేశాల మేరకు బస్టాండ్ ఆవరణలో మండల అధ్యక్షుడు మగ్గిడి తిరుపతి సంఘం జెండాను ఆవిష్కరించారు. గల్ఫ్ కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం సమితి నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గల్ఫ్‌లో ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవడంలో నాయకులు తమ వంతు సహాయం అందిస్తున్నారని, ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ అనేక కుటుంబాలకు అండగా నిలిచామని వివరించారు. అనంతరం పట్టణంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గల్ఫ్ కార్మికులైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మగ్గిడి తిరుపతి, వివిధ గ్రామాల కమిటీల సభ్యులు, రాంపూర్, తిమ్మాపూర్, మహమ్మద్బాద్, రోటిగూడ, చింతగూడ, జన్నారం, పొనకల్, అక్కపెల్లి గూడెం, దేవునిగూడెం, కవ్వాల్, కామన్ పెల్లి, కిష్టపూర్, ధర్మారం, బాదంపల్లి, చెర్లపల్లె, ఇందన్ పెల్లి, మురిమడుగు నాయకులు పాల్గొన్నారు.



# మిర్చి రైతులకు తీరిన విద్యుత్ కష్టాలు

**ప్రజాపక్షం / కౌటాల :** కౌటాల మండలం తాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మిర్చి రైతుల విద్యుత్ సమస్య పరిష్కారమైంది. గత మూడు నెలలుగా 25 కెవి సామర్థ్యం కలిగిన వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ (డిటిఆర్) పాడైపోవడంతో సాగు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ బడగే సంతోష్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లు పాడైతే రైతులు కౌటాల, కాగజ్ నగర్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, సొంత ఖర్చులతో ట్రాక్టర్లపై వాటిని తెచ్చుకునేవారని రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం సర్పంచ్ చొరవతో అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను నేరుగా పొలాల వద్దకే పంపించి అమర్చారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కావడంతో మిర్చి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బడగే సంతోష్, విద్యుత్ శాఖ ఎఇ అంజలి కుమార్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఉపాధ్యాయుల ధర్నా

### సిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు పిఆర్‌టియు టిఎస్ నాయకులు తెలిపారు. శనివారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్ బి ఉర్దూ స్కూల్లో ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 ఆగస్టుకు ముందు నియమితులైన వారికి టెట్ అవసరం లేదని అప్పట్లో ప్రభుత్వాలు స్పష్టం చేశాయని గుర్తు చేశారు. ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న వారందరికీ టెట్ తప్పనిసరి చేయడం అన్యాయమని పేర్కొన్నారు. తక్షణమే ఆర్‌టిఇ చట్టంలో సవరణలు చేసి టెట్ నిబంధనను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులంతా తరలివచ్చి ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్ దాస్, పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాసరావు, టియుటిఎఫ్ అధ్యక్షులు దారి శెట్టి బాను ప్రకాష్, జాడి దేవాజీ, తంగేడి పల్లి రాకేష్, బుడుగు శ్రీనివాస్, శశికాంత్, కవిత, నాగేశ్వరరావు, సునిత, జగదీష్, నీలయ్య, నీరజ, జాస్మీన్, సంతోషి, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



# జనవరిలో 2.05 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

### మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి ఏరియాలో జనవరి నెలలో 2.05 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తితో పాటు 44 రేకుల బొగ్గు రవాణా విజయవంతంగా పూర్తి చేయడం సంస్థ సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరు ఉత్పత్తిపై ప్రభావం చూపుతోందని, దీనిని అధిగమించేందుకు యూనియన్ నాయకులతో సమన్వయం చేసుకుంటున్నామని వెల్లడించారు. అండర్‌గ్రౌండ్ గనుల్లో 100 శాతం ఉత్పాదకత సాధించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పనిగంటలను సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, డిజిఎంలు అశోక్, కిరణ్ కుమార్, సివిల్ ఎస్ఇ శ్రీధర్, సీనియర్ పిఒ సత్యనారాయణ పాల్గొన్నారు.




## ఫిబ్రవరి 12 సమ్మెకు బిఎంఎస్ దూరం

### బిఎంఎస్ జనరల్ సెక్రెటరీ రవీంద్ర హిమ్టే

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** రాజకీయ ప్రేరేపిత ఉద్దేశ్యాలతో కొన్ని కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఫిబ్రవరి 12న పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వడం లేదని భారతీయ మజ్దూర్ సంఘ్ జనరల్ సెక్రెటరీ రవీంద్ర హిమ్టే స్పష్టం చేశారు. ఈ సమ్మెలో బిఎంఎస్ పాల్గొనదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లలో వేతనాల కోడ్, సామాజిక భద్రతా కోడ్ విప్లవాత్మకమైనవని ఆయన కొనియాడారు. మిగిలిన రెండు కోడ్‌లలోని కొన్ని నిబంధనలపై ఉన్న ఆందోళనలను ఇప్పటికే కేంద్ర కార్మిక మంత్రి దృష్టికి తీసుకెళ్లామని, వాటిని పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వ హామీల నేపథ్యంలో కార్మిక కోడ్‌ల అమలు నోటిఫికేషన్‌లను బిఎంఎస్ స్వాగతిస్తుందని రవీంద్ర హిమ్టే వివరించారు. కార్మిక అనుకూల కార్యక్రమాలకు మద్దతు ఇస్తూనే, కార్మికులకు నష్టం కలిగించే విధానాలను తమ సంఘం గట్టిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. కార్మిక రంగాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ ఆందోళనలకు దూరంగా ఉంటున్నట్లు ఆయన ప్రకటించారు.

## కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్‌పై బిజెపి జెండా ఎగురవేస్తాం

### ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్:** రాబోయే కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తుందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ధీమా వ్యక్తం చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎంఎల్ఏ నివాసంలో శనివారం బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో స్థానిక సంస్థలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. కాగజ్ నగర్ పట్టణానికి నూతన శాఖ గ్రంథాలయ భవన నిర్మాణానికి ఎంపి ల్యాడ్ నిధుల నుండి 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

## సిఎం కప్‌లో విజేతగా నిలిచిన అచ్చంపేట్ జట్టు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని, క్రీడా ప్రతిభను ఛాటిచెప్పారు. ఇందులో భాగంగా అచ్చంపేట జట్టు కబడ్డీ పోటీలో విజేతగా నిలువగా, రన్నరప్‌గా ఆరేపల్లి టీం నిలిచింది. వాలీబాల్ లో వడ్డేపల్లి జట్టు విజయం సాధించగా రన్నరప్‌గా మాగి జట్టు నిలిచింది. ఖోఖోలో విజేత మల్లూరు కాగా బంజేపల్లి రన్నరప్‌గా నిలిచాయి. ఆయా క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం మండల ప్రజాపరిషత్ అధికారి శివకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఆర్‌యుపీపీ టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని తుంకిపల్లి హిందీ ఉపాధ్యాయుడు ఎస్.మహద్‌రావు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయసంఘ సభ్యులు ఆయనను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పి.వెంకట్ రాంరెరడ్డి, నిజాంసాగర్ మండల విద్యాశాఖ అధికారి టి.తిరుపతి రెడ్డి, హిందీ ఉపాధ్యాయులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రయోగాలతోనే విద్యార్థులకు విషయ పరిజ్ఞానం

**ప్రజాపక్షం / దండేపల్లి :** విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందాలంటే ప్రయోగశాల బోధన ఎంతో అవసరమని దండేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సంఘర్ష్ రాజేశ్వర్ రావు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దండేపల్లి, లక్సెట్టిపేట, జన్నారం మండలాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పుస్తక పఠనమే కాకుండా, సాంకేతిక పద్ధతులు మరియు ప్రయోగాల ద్వారా బోధించడం వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతాయని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విజ్ఞాన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొట్టే రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, రమేష్, కిషన్, సునీత, శ్రీనివాసరెడ్డి, సిఆర్పి గరిగే నరసయ్య పాల్గొన్నారు.

## రోడో మీటర్‌తో గ్రామాల మధ్య దూరం కొలత

**ప్రజాపక్షం / దండేపల్లి :** దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ నుండి వందూర్ గూడ గ్రామాల మధ్య గల దూరాన్ని శనివారం అధికారులు రోడో మీటర్‌తో కొలిచారు. నెల్కి వెంకటాపూర్ గ్రామ పంచాయతీ నుండి వందూర్ గూడను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ స్థానిక ఆదివాసీలు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాల మధ్య దూరం తక్కువగా ఉందని వారు దావా వేయడంతో, దూరాన్ని కొలవాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాలతో పిఆర్ జిల్లా ఎఇఇ రాం మోహన్, ఎంపిడిఒ జాగర్లమూడి ప్రసాద్, మండల పిఆర్ ఎఇఇ అఖీబ్ ఈ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కొలతలు నిర్వహించామని, దీనికి సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు.



# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న..

ప్రజాపక్షం/దిలావర్పూర్ : విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత తీరాలకు చేరుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి(డిఈఓ) దర్శనం భోజన్న పిలుపునిచ్చారు.శనివారం ఆయన దిలావర్పూర్ మండలంలోని బన్సపల్లి ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి,విద్యార్థుల అభ్యసన ప్రగతిని స్వయంగా పరిశీలించారు.

### తొలిమెట్టు,ఎఫ్ ఎల్ఎన్‌పై సమీక్ష..

ముందుగా ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డిఈఓ,అక్కడ అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమ తీరుతెన్నులను పరిశీలించారు.ముఖ్యంగా మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ఎఫ్ఎల్ఎన్ పరీక్షల గురించి ఉపాధ్యాయులతో సమీక్షించారు.విద్యార్థులను ఇప్పటి నుంచే ఈ పరీక్షలను సంసిద్ధులను చేయాలని,ప్రాథమిక స్థాయిలోనే చదవడం,రాయడం వంటి నైపుణ్యాలను మెరుగుపరచాలని సూచించారు.

### పదవ తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం..

అనంతరం ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలని సూచించారు.పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులు,స్లిప్ పరీక్షలు, గ్రాండ్ టెస్టులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.అభ్యాస దీపికలను క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేస్తూ, సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు.వంద శాతం హాజరుతో చదివి,వెనుకబడిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థానాన్ని అగ్రభాగంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పర్యవేక్షణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలలో పాల్గొనాలి

ప్రజాపక్షం/నేరడిగొండ : సీఎం కప్ పోటీల్లో భాగంగా శనివారం నేరడిగొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాజ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థులు క్రీడల్లో ఎంత ఉత్సాహంతో పాల్గొంటే అంత ఎత్తుకు ఎదుగుతారని,తాను సైతం క్రీడల్లో రాణించి పిఈటీ టీచర్ గ పనిచేశానని అన్నారు.గిరిజన విద్యార్థులు ఎక్కువగా క్రీడల్లో రాణించాలని గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు.వాటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవాలని అన్నారు.

### వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల పాఠశాల స్మృతులను గుర్తు చేశారు.విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శేఖర్,జెడ్పి పాఠశాల ప్రిన్సిపల్ పద్మ,కేజీబీవీ ప్రిన్సిపల్ రజిత,ఉపాధ్యాయ సిబ్బంది,సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,మాజీ సర్పంచులు శ్రీకాంత్,జ్యోతి,లక్ష్మీ ,తో పాటు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ : జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం రోజుల్లోపు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.లబ్ధిదారులకు మంజూరైన గృహ నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.ఎంపికైన లబ్ధిదారులు వెంటనే పునాది పనులు మొదలుపెట్టేలా క్షేత్రస్థాయి అధికారులు ప్రోత్సహించాలని సూచించారు.ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.పనులు పూర్తయిన దశల వారీగా లబ్ధిదారుల ఖాతాలోకి నిధులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేసి పరిశీలనగతిన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,హౌసింగ్ పిడి రాజేశ్వర్,ఆయా మండల ప్రత్యేక అధికారులు శంకర్,బాలిక్ అహ్మద్,శ్రీనివాస్,రాజ నర్సయ్య,మండల హౌసింగ్ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గజ్జలమ్మ వార్షికోత్సవం

ప్రజాపక్షం/కుంటాల : కుంటాల ప్రసిద్ధ గజ్జలమ్మ ఆలయ ఆరో వార్షికోత్సవాలు శనివారం ముగిశాయి .పండితులు వినయ్ పాండే,శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి నిత్యవిధి,మహాపూర్ణాహుతి,కుంభాభిషేకం, పుష్పభిషేకం,గ్రామ మహిళలచే భోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అమ్మవారి ఉత్సవాలకు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా నలుమూలల నుండే కాకుండా మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.మహిళలంతా బోనమెత్తుకుని గ్రామంలో ప్రధాన వీధుల గుండా శోభ యాత్ర నిర్వహించారు.శివ సత్తుల పునకాలు,పోతారాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.గ్రామస్థులంతా కలిసి గ్రామ దేవతలకు నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ సర్పంచ్ జక్కుల గజేందర్,ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.అన్నదాత పంచాయతీ కార్యదర్శి చాట్ల గాయత్రి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.సర్పంచ్ జక్కుల గజేందర్,మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్,బిజెపి సీనియర్ నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్,విలాస్ గాదెవార్,బి.ఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తాత్రి,భక్తులు,మహిళలు గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు బైంసా రూరల్,సిఐ ప్రవీణ్ కుమార్,కుంటాల ఎస్సై అజయ్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నూర్‌బాషా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అహ్మద్

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి: తెలంగాణ ముస్లిం నూర్‌బాషా/దూదేకుల (వృత్తి) సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మండలంలోని ఉప్లూర్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ నియమితులైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ జైనోద్దీన్, జిల్లా అధ్యక్షులు షేక్ షాదుల్లా తెలిపారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర కార్యవర్గం అధికారిక ఉత్తర్వులను శనివారం అందజేశారు. మహ్మద్ అహ్మద్ గత కొంత కాలంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర నాయకత్వం, జిల్లాస్థాయిలో సంస్థను బలోపేతం చేసే బాధ్యతను ఆయనకు అప్పగించిందన్నారు. జిల్లావ్యాప్తంగా నూర్‌బాషా/దూదేకుల కమ్యూనిటీ సభ్యులను ఏకం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయటం అవగాహన సదస్సులు నిర్వహించం రాష్ట్ర కార్యవర్గ సూచనల మేరకు జిల్లాలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయటం లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

# అక్రమ మొరం తవ్వకాలను అడ్డుకున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాపక్షం/బైంసా : బైంసా మండలంలోని వాలేగాం గ్రామ శివారులోని 130 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిని పేదలు స్వాధీనం చేసుకొని కొంతకాలంగా భూ పోరాటం కొనసాగిస్తున్నారు.రెవెన్యూ అధికారులు మేం సర్వే చేసి మీకే ఇస్తామని అంటున్నారు.కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు.జెసిబి టిప్పర్లు పెట్టి మొరాన్ని దవ్వి ఇటుక బట్టీల కోసం తదితర వాటి కోసం తరలిస్తున్న సందర్భంలో భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు అడుకున్నారు.జెసిబి,టిప్పర్‌ను వదిలి యజమానులు పారిపో యారు.రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అధికారులు వచ్చారు.వెంటనే ఈ వాహనాలను సీజ్ చేసి బండి ఓనర్ల పై కూడా కేసులు నమోదు చేసి అక్రమంగా భూమిని లెవలింగ్ చేయించుకున్న వారిని మట్టిని అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది.చేతులు రావు కానీ అక్రమంగా మట్టి విక్రయాలు చేస్తున్న వారితో కుమ్ముక్కై యదేచ్చగా దందాలు సాగిస్తారు.వెంటనే మట్టి తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాధికారులను మేము డిమాండ్ చేస్తున్నాం.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూ తన్ కుమార్,జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి,రైతు సం ఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నరసయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మాపూరం ముత్తన్న ,వాలేగాం భూ పోరాట కమిటీ అధ్యక్షురాలు కుతాడి విజయ,కార్యదర్శి బీరోళ్ళ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప వినియోగం చట్టవిరుద్ధం

ప్రజాపక్షం/నేరడిగొండ : అటవీ శాఖ జిల్లా అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్,అటవీ డివిజనల్ అధికారి చిన్న విశ్వనాథ్ బుస రెడ్డి,ఆదేశాలా మేరకు మండలంలోని అటవీ ఉత్పత్తుల వినియోగదారులు కలప పనులు చేసే కార్పెంటరర్ లు అడవుల నుండి సేకరించిన అక్రమ కలప ఎట్టి పరిస్థితిలో ఉపయోగించ కూడదని మండల అటవీధికారి బెజ్జారం గణేష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు,ఒక వేళ అటవీశాఖ అనుమతి లేని కలప ఉపయోగిస్తునట్టు తనిఖీలో తెలితే,అటవీ చట్ట ప్రకారం కలప కోత మెషిన్ తక్షణమే జప్తు చేయటం జరుగుతుంది.కాబట్టి అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరిస్తూ అటవీ శాఖ గుర్తింపుపొందిన కలప డిపో నుండి సేకరించిన మాత్రమే వినియోగించాలి అని అన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు సన్మానం

ప్రజాపక్షం/మామడ : 77వ గణతంత్ర వేడుకల్లో మామడ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్,ఆర్డీఓ రత్నకల్యాణి చేతుల మీదుగా తను చేసిన సేవలకు గాను ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ను ఘనంగా శనివారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఆయా పత్రికల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా,రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తామని,కోడ్ ముగిసిన వెంటనే యథావిధిగా తిరిగి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా నర్సాగౌడ్

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండల కేంద్రానికి చెందిన పూలూరి నర్సాగౌడ్‌ని బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో అతనికి నియామక పత్రం అందజేసి మాట్లాడారు. తనను జిల్లా ఓబీసీ కార్యదర్శిగా నియామకం చేసిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా నన్నారు. మున్సిపల్ కేంద్రంలో 12 వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ సభ్యులను గెలిపించడమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మల్కన్నగారి మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు రవీందర్, మధు, లక్ష్మణ్‌గౌడ్, హరిప్రసాద నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంపీఆర్

ప్రజాపక్షం/బోధన్: మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరితే అభ్యర్థుల గెలుపు సులువు అవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయం లో మున్సిపల్ ఎన్నికలకు పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ... పట్టణ ఎన్నికలలో 22వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకొని వెళ్లాలని, అభ్యర్థులకు తెలియచేశారు. సమావేశం అనంతరం బోధన్ పట్టణంలోని మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కుర్తే శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు బిజెపి నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భీమ్‌గల్‌లో పొరుగు రాజకీయం

## స్థానిక నాయకుల ఆవేదన, అన్ని పార్టీలలో ఇదే తంతు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో భీమ్‌గల్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అయితే ఈ సారి ఎన్నికల్లో స్థానిక సమస్యల కంటే 'పొరుగు నేతల పెత్తనం' అన్న అంశం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీ అభివృద్ధిని కాంక్షించాల్సిన చోట, పొరుగు గ్రామాలకు చెందిన నాయకుల జోక్యం మితి మీరుతోందని స్థానిక ఓటర్లు, ఆశావహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని పార్టీలలో ఇదే విధంగా ఉండటంతో స్థానిక నాయకులు మండిపడుతున్నారు.

### సీట్ల కేటాయింపులోనూ వారిదే నిర్ణయం

సాధారణంగా మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక వార్డు సమీకరణలు, అభ్యర్థుల బలాబలాలను బట్టి టికెట్లు కేటాయిస్తారు. కానీ భీమ్‌గల్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. పార్టీలపరంగా ఎవరికి ఏ సీటు ఇవ్వాలో కూడా ఇక్కడి నాయకులతో సంబంధం లేకుండా, పొరుగు ప్రాంతాలకు చెందిన 'ముఖ్య నేతలు' నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పట్టున్న అభ్యర్థులను కాదని, తమకనుకూలంగా ఉండే వారిని, తమ చెప్పు చేతల్లో ఉండే వారిని నామినేట్ చేయాలని పొరుగు నేతలు ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

### స్థానిక నేతల్లో అసంతృప్తి :

తమ పట్టణ పరిధిలోని నిర్ణయాలు తమకే వదిలేయాలని, పొరుగు వారి పెత్తనాన్ని తాము అంగీకరించబోమని స్థానిక నాయకులు బాహాటంగానే అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. 'మేము ఇక్కడే ఉంటాం, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం. కానీ అభ్యర్థుల ఎంపికలో వేరే ప్రాంతాల వాళ్లు వేలు పెట్టడం ఏంటి ?' అని ఒక వార్డు ఆశావహుడు ప్రశ్నించారు. ఈ 'పరాయి' జోక్యం వల్ల నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని వారు వాదిస్తున్నారు.

### మున్సిపాలిటీపై పట్టు కోసమేనా ?

భీమ్‌గల్ మున్సిపాలిటీపై రాజకీయ ఆధిపత్యాన్ని చలాయించే క్రమంలోనే పొరుగు నేతలు ఇలా సీట్ల కేటాయింపులో తలదూర్చుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ప్రభావం రాబోయే పోలింగ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ 'లోకల్ వర్సెస్ నాన్‌లోకల్' పోరు చివరకు రెబల్ అభ్యర్థుల బెడదకు దారి తీసి అవకాశం కూడా ఉంది.

**ప్రజల ప్రశ్న :** 'మా ఓటు .. మా అభ్యర్థి.. మరి నిర్ణయం పొరుగు వారిదా ?' అంటూ పట్టణ ప్రజలు నిలదీస్తున్నారు. ఏది ఏమైనా భీమ్‌గల్ మున్సిపల్ రాజకీయం ఇప్పుడు పొరుగు నేతల పెత్తనంచుట్టూ తిరుతుండటం గమనార్హం.

# ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా

**ప్రజాపక్షం/నిజామాబాద్:** మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులో ఉన్నందున జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర తొలి సిఎం కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలుస్తున్నందున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు, జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు దొన్కంటి నర్సయ్య తెలిపారు. ఈ నిరసనను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు బైక్‌లు తీసుకుని రావలని కోరారు. మాజీ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. విజయవంతం చేయాలని కోరారు.

# ఈ వారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల ద్వారా రూ. 7,90,000

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజుల్లో జనవరి 27 మొదలు జనవరి 31 వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 84 నమోదు కాగా జరిమానాగా రూ. 7,90,000 విధిస్తు కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్, బోదన్, నిజామాబాద్ డివిజన్‌లోని సంబంధిత కోర్టులు వీరికి జరిమానా విధించమైంది. ఇందులో ఐదుగురికి జైలు శిక్ష సైతం విధించడం జరిగిందని పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. కావున ప్రజలు ముఖ్యంగా గమనించదగ్గ విషయాలు ఏమనగా ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడుపరాదు, వాహనదారులు వాహానానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు.

# సోసైటీకి బస్వంత్ రావు చేసిన సేవలు అభినందనీయం

## డిసిసిబి సిఇఒ నాగభూషణ్



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ నియోజకవర్గ సాలూర మండల కేంద్రం సోసైటీకి సీఈఓ బస్వంత్ రావు చేసిన సేవలు అభినందనీయమని రైతులకు సేవలు అందించడంలో ఆయన ముందంజాలో ఉండేవారని డీసీసీబీ సీఈఓ నాగ భూషణ్ అన్నారు. శనివారం బోధన్ నియోజకర్గం సాలూర మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో సాలూరా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వాలన చేశారు. అనంతరం డీసీసీబీ సీఈఓ నాగ భూషణ్ మాట్లాడారు. కార్యవర్గం, సభ్యుల, రైతుల సహకారంతో సోసైటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లందుకు బస్వంత్ రావు ఎంతో కృషి చేశారని, విధి నిర్వహణలో తన నిజాయితీని చాటుతూ ఉత్తమ సేవలు అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. గత 42సంవత్సరాలుగా సహకార రంగంలో సుధీర్గకాలం అంకిత భావంతో సహకార సంఘాలతో పాటు జిల్లా కేంద్రం సహకార బ్యాంకు, జిల్లా సహకార శాఖ అభివృద్ధికి సేవలు అందించి సహకార రంగానికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా బస్వంత్ రావు దంపతులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. సోసైటీ సీఈఓ బస్వంత్ రావు మాట్లాడుతూ.. సాలూరా సోసైటీకి ఉత్తమ సేవలు అందించినందుకు గాను జాతీయ రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకోవడానికి గల కారణం సోసైటీ సిబ్బంది, రైతుల సహకారమే ఇందుకు కారణమని అన్నారు. తన ఉద్యోగ వృత్తిలో సోసైటీ సేవలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో శ్రీనివాస్, డీసీసీబీ మాజీ ఛైర్మన్ గంగాధర్ రావు పట్వారి, సోసైటీ మాజీ ఛైర్మన్లు అల్లే జనార్ధన్, శరత్, రవి, ఏఎంసీ ఛైర్మన్ చీల శంకర్, సర్పంచి సోక్కం లావణ్య, గ్రామ పెద్దలు ఇల్తెపు శంకర్, గడ్డం గంగులు క్లస్టర్ అధికారి రవీందర్, గ్రామస్తులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంపీఆర్



**ప్రజాపక్షం/బోధన్:** మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరితే అభ్యర్థుల గెలుపు సులువు అవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయం లో మున్సిపల్ ఎన్నికలకు పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ... పట్టణ ఎన్నికలలో 22వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకొని వెళ్లాలని, అభ్యర్థులకు తెలియచేశారు. బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కుర్లే శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు బిజెపి నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు నోటీసులు ప్రతీకార రాజీయాలకు పరాకాష్ట

## బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** సిఎం రేవంత్‌రెడ్డి విచారణల పేరుతో ప్రతీకార రాజకీయాలకు తెర తీశారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో భాగంగానే తెలంగాణ తొలి సిఎం కేసీఆర్‌ను విచారణకు రావలని నోటీసుల మీద నోటీసులు జారీ చేయిస్తూ శాడిజాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ అని ఆయన దుయ్యబట్టారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగానే తల తోక లేని ఫోన్ ట్యాపింగ్ కేసు అని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు సిట్ పేరుతో నోటీసులు జారీ చేశారన్నారు. విచారణకు సహకరిస్తానని, సిట్ బృందం ఎర్రవల్లిలోని తన ఫార్మ్ హౌస్‌కి వచ్చి విచారించాలని కేసీఆర్ అభ్యర్థించినా పరిగణలోకి తీసుకోకుండా హైదరాబాద్‌లోనే విచారణకు రావలని మళ్లీ నోటీసులు జారీ చేయడం వెనుక కుట్రకోణం దాగి ఉందని జీవన్‌రెడ్డి ఆరోపించారు.

# బిఆర్ఎస్ పార్టీనే బీసీలకు సముచిత స్థానం

## మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్

**ప్రజాపక్షం/బోధన్:** బీఆర్ఎస్ పార్టీలో మాత్రమే బీసీలకు సముచిత స్థానం, సామాజిక న్యాయం జరుగుతుందని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల దేవిదాస్, బింగి గంగాధర్ మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో పార్టీలోకి చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే షకీల్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ సతీష్, బొడ్డు నారాయణ, పట్నం రవి, శ్రీకాంత్, సంతోష్ పాల్గొన్నారు.

# అందుబాటులోకి మన ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్ యాప్

## కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి



**ప్రజాపక్షం/నిజామాబాద్:** ఇసుక అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం సరికొత్తగా ప్రవేశ పెట్టిన మన ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్ యాప్ విధానాన్ని జిల్లాలో అందుబాటులోకి తెచ్చామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె సబ్‌కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మైనింగ్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఈ నూతన విధానం అమలుకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్ విధానం అమలు కోసం జిల్లాను ఎంపిక చేసినందున అధికారులు నిబద్ధతతో పని చేసి నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా చొరవ చూపాలన్నారు. తహసీల్దార్లు పకడ్బంధీగా విధులు నిర్వర్తించాలని, ఆర్డీఓలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏడీ సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా సాగింది. ఈ మేరకు ఆలయ ఆవరణలో స్వామి వారికల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కి లక్ష్మి దేవితో వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి దీవెనలు పొందారు. ముందుగా సతీ సమేతుడైన స్వామి వారిని పల్లకిలో భాజా భజంత్రీల మధ్య కల్యాణ మండపానికి తీసుకవచ్చారు. లక్ష్మి నరసింహస్వామి వారికి గ్రామ సర్పంచి సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ దంపతులు, ఆలయ ఈఓ వేణు, గ్రామస్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తాళికట్టు కార్యక్రమం నిర్వహించారు. అలాగే యజ్ఞ హోమం నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం పోలీస్ కానిస్టేబుల్ జిలకర ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జిలకర ప్రసాద్ గత 16సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామస్తులు, పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన ధనిత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బాలికలు చేసిన పేరిణి నృత్యం భక్తులను సందర్శకులను ఆకర్షించింది. ఇందులో బాలికలు నృసింహస్వామి, లక్ష్మి దేవి అవతారాల్లో అలంకరణ చూపరులను ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రేపు స్వామి వారి రథోత్సవం, ఎల్లుండి కుస్తీ పోటీలు, చక్రతీర్థం(జాతర)తో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

